



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 17-2-2026 | పేజీలు : 10

## మెదక్ బల్దియాపై హస్తం జెండా





చక్రం తిప్పిన మైనం పల్లి హన్మంత్ రావు

పట్టు వదలని విక్రమార్కులు తండ్రి కొడుకులు

బి ఆర్ ఎస్ కు షాకిచ్చిన ప్రజలు

సెగ్మెంట్ లో మెదక్ రామాయంపేట హస్తం కైవసం

మెదక్ మున్సిపల్ చైర్మన్ గా కానుగు మాధవి

2లో

వైస్ చైర్మన్ గా దొంతి నరేష్ గౌడ్

మెదక్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

ఎక్స్ అఫీషియో ఓటుతో చైర్మన్ పదవి దక్కించుకున్న కాంగ్రెస్







2లో

## అందోల్-జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ గా కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్‌గా చిట్టిబాబు

-వైస్ చైర్మన్ పదవిపై వీడిన ఉత్కంఠ

-పార్టీ కోసం కష్టపడిన చిట్టి బాబుకు సముచిత ప్రాధాన్యం

## కన్నుల పండుగగా రథోత్సవం



2లో



అందోలు మండల పరిధిలోని కన్సాన్ పల్లి గ్రామంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన రథోత్సవం కన్నుల పండువగా వైభవంగా సాగింది. రామలింగేశ్వర ఆలయం వద్ద సోమవారం సాయంత్రం మొదలైన రథోత్సవం గ్రామ వీధుల గుండా కొనసాగుతూ ఈశ్వరాలయం వరకు కొనసాగింది. అంతకుముందు ఉదయం రామలింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం ఆలయ నిర్వాహకులు ఘనంగా జరిపించారు. సాయంత్రం రథాన్ని సుందరంగా అలంకరించి, ఉత్సవమూర్తులను రథంలో ప్రతిష్టించి గ్రామంలోని వీధుల గుండా రథాన్ని యువకులు తాళ్లతో లాగుతూ రథోత్సవం నిర్వహించారు. రథోత్సవం గ్రామ వీధుల గుండా వెళుతుంటే ఆడపడుచులు జల కడవ, మంగళహారతులతో స్వాగతం పలికారు. రథోత్సవం ఆధ్యాంతం డప్పు చప్పుల్ల నడుమ యువకుల నృత్యాలతో, దండకాలతో అహల్లాదకరంగా కొనసాగింది. రథోత్సవ కార్యక్రమాన్ని వీక్షించేందుకు మహిళలు, యువకులు, పిల్లలు, పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.





## రామ్ సింగ్ తండావాసుల కష్టాలకు మోక్షం..

## ఎట్టకేలకు పూర్తయిన రోడ్డు మరమ్మతులు.!

నర్సాపూర్ ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) అధికారుల నిర్లక్ష్యం, సర్పంచ్‌ల పాలన లేకపోవడంతో గత కొంతకాలంగా నరకప్రాయంగా మారిన నర్సాపూర్ మండలం రామ్ సింగ్ తండా రోడ్డుకు ఎట్టకేలకు మహర్దశ పట్టింది. 'రోడ్డు మరమ్మతుకు నోచుకోక ఆందోళన' అంటూ గత డిసెంబర్ 4వ తేదీన 'ప్రజాజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు ఎట్టకేలకు స్పందించారు.అప్పట్లో నరకప్రాయం.. గత ఏడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు తండాకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా కొట్టుకు పోయింది. దీనివల్ల అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా రాలేని దయనీయ స్థితి నెలకొంది. రోడ్డు గుంతలమయంగా మారడంతో రామ్ సింగ్ తండా వాసులు నిత్యం ప్రాణసంకటంలో ప్రయాణించేవారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో, గ్రామస్థులు రోడ్డుపైనే నిరసన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మారిన పరిస్థితి..సంబంధిత కాలేశ్వరం ప్రాజెక్ట్ అధికారులు సహాయ సహకారంతో మూడు రోజుల క్రితం పనులు చేపట్టి చర్యలు తీసుకున్నాను. ప్రస్తుతం రోడ్డు నిర్మాణం సమర్ధవంతంగా పూర్తి కావడంతో తండా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన 'ప్రజాజ్యోతి' పత్రికకు మరియు వెంటనే స్పందించి పనులు పూర్తి చేయించిన కాలేశ్వరం అధికారులకు తండా ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోడ్డు పూర్తవ్వడంతో తండాకు రవాణా సౌకర్యం మెరుగుపడి, రోగులు, విద్యార్థుల కష్టాలు తీరాయని తండావాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మెదక్ బల్దియా పై ఎగిరిన హస్తం జెండా

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 16: మెదక్ లో జరిగిన మున్సిపల్ ఎన్నికలు ప్రభుత్వం పనితీరుకు గీటు రాయిగా నిలిచాయి. ప్రభుత్వం మీద ప్రజలకు వున్న నమ్మకాన్ని నిలబెట్టాయి. సిఎం. రేవంత్రెడ్డి పాలన మీద మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ రావు లు చేపడుతున్న పనులపై ప్రజలు సంతృప్తికరంగా వున్నట్లు ఫలితాలు వెల్లడించాయి. కాంగ్రెస్ మరింత మెరుగుపడిందనే ఆశలు నాయకుల్లో కల్పించాయి. ఇది ఏకపక్ష విజయం కాకపోయినా, జనం మాత్రం బిఆర్ఎస్ కన్నా, కాంగ్రెస్ ప్రభుత్వాన్నే విశ్వసిస్తున్నట్లు మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలలో తేలిపోయింది.మెదక్ మున్సిపల్ ను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థిని కానుగు రాధిక చైర్మన్ గా వైస్ చైర్మన్ గా దొంతి నరేష్ గౌడ్ లు ఎన్నికయ్యారు .సోమవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగాయి చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న 14 మంది కౌన్సిలర్లతో పాటు బీఎస్పీ 1, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఎక్స్ అఫిషియో ఓటుతో చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుంది . ముందుగా 32 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేపట్టారు తర్వాత నిర్వహించిన చైర్మన్ ఎన్నికలకు 24వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కానుగు రాధిక మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా 20వ వార్డు కౌన్సిలర్ మన్సూర్ ప్రతిపాదించారు. వారి ప్రతి పాదనను 19వ వార్డు కౌన్సిలర్ గంట సంపత్ బలపరిచారు .కాంగ్రెస్ పార్టీ తరపున 14 మంది కౌన్సిలర్లు ఒక బీఎస్పీ కౌన్సిలర్ ఎక్స్ అఫీషియో సభ్యుడు ఎమ్మెల్యే రోహిత్ రావు చేతులెత్తి బలపరిచారు. బిజెపి సభ్యులు ఎన్నిక సమయంలో లేకపోవడంతో 30 మంది సభ్యులలో ఎమ్మెల్యే ఓటుతో కలిపి 16 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థికి రావడంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందినట్లుగా ఎన్నికల అధికారులు జిల్లా పరిషత్ సిఈఓ ఎల్లయ్య ప్రకటించారు.బిఆర్ఎస్ పార్టీ తరపున మూడో వార్డు కౌన్సిలర్ కొట్టాల లలితను ఆ పార్టీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు ప్రతిపాదించారు.బట్టి ఉదయకుమార్ బలపరిచారు. వారికి సరిపోయిన అన్ని ఓట్లు లేకపోవడంతో ముందుగా 16 ఓట్లు వచ్చిన కానుగు రాధికను మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైనట్లుగా అధికారులు ప్రకటించారు.అనంతరం బి ఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశ మందిరం నుండి బయటకు వెళ్లిపోయారు.కోరం ఉన్నందున వైస్ చైర్మన్ ఎన్నికను ఎన్నికల అధికారులు చేపట్టారు వైస్ చైర్మన్ అభ్యర్థిగా దొంతి నరేష్ గౌడ్ ను అరుణార్థి వెంకటరమణ ప్రతిపాదించగా తోడుపునూరి శివరామకృష్ణ బలపరిచారు. దీంతో వైస్ చైర్మన్ గా దొంతి నరేష్ గౌడ్ ఏకగ్రీవంగాఎన్నికయ్యారు .నూతనంగా ఎన్నికైన చైర్మన్ కానుగురాధిక , వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ లను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఘనంగా సత్కరించారు.రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధిని చేసి చూపుతామని ఆయన తెలిపారు.కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల అధికారులు రాజిరెడ్డి, వర ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఎన్నిక పూర్తి వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో డిఎస్పి ప్రసన్నకుమార్ మెదక్ టౌన్ సిఐ మహేష్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు చేపట్టారు.



## కన్నుల పండుగగా రథోత్సవం

### ఈశ్వరాలయం వద్ద భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణ

అందోలు, ఫిబ్రవరి16, (ప్రజాజ్యోతి):200 సంవత్సరాల చరిత్ర కలిగి గ్రామంలో 'ఈశ్వరాలయం'గా పేరుగాంచిన పురాతన శివాలయం వద్ద సోమవారం భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. శివరాత్రి సందర్భంగా లింగోద్భావ కాలంలో ఆలయం వద్ద శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఉపవాసం విరమించడానికి భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చే భక్తుల కు అన్న ప్రసాదం అందించేందుకు నిర్వాహకుల ఆలయం వద్ద అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన అన్న ప్రసాద వితరణ రాత్రి 8 గంటల వరకు కొనసాగింది. ప్రతి సంవత్సరం ఎంతో నిష్టగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పలువురు దాతలు సహకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. చిన్నారులు సైతం రథాన్ని లాగుతూ భగవంతుని సేవలో పునీతులయ్యారు. తాళ్ళను రథానికి కట్టి యువకులు, పెద్దవాళ్లు రథాన్ని లాగుతుంటే చిన్నారులు సైతం తమ తోడ్పాటును అందించారు. 'హర హర మహాదేవ', 'ఓం నమశ్శివాయ' అంటూ రథాన్ని లాగడంలో చిన్నారులు సైతం పోటీపడ్డారు. తమ చిట్టి చేతులతో రథాన్ని ముందుకు నెడుతూ రథోత్సవంలో పాల్గొన్నారు. రథోత్సవ కార్యక్రమం ఆద్యాంతం కన్నుల పండుగగా సాగింది.

## ఇశ్రాతాబాద్ లో సామాజిక తనిఖీ.

### గ్రామ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్..

సదాశివపేట ఫిబ్రవరి 16 ప్రజాజ్యోతి: మండలంలోనిఇశ్రీతాబాద్ గ్రామంలో యన్ ఆర్ ఇ జి ఎస్ సామాజిక తనిఖీ లో భాగంగా గ్రామ సభ సోమవారం గ్రామ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమంలో ఏపీవో గీతా దేవి సోషల్ ఆడిట్ సూపర్వైజర్ ముఖ్య అతిథులుగా హాజరై నారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో నిర్వహించిన పనుల సామాజిక తనకి నిర్వహించారు ఈ కార్యక్రమంలో. ఉపసర్పంచ్ కట్టెకొన్ శ్రీనివాస్. వార్డ్ సభ్యులు మరియు ఎ పి ఓ గీతదేవి గారు. సోషల్ ఆడిట్ సూపెర్వైసర్ శ్రీలత. గ్రామ సెక్రటరీ నర్సిములు ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు



# అందోల్-జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ గా కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ గా చిట్టిబాబు

అందోలు, ఫిబ్రవరి16, (ప్రజాజ్యోతి): అందోల్- జోగిపేట మున్సిపాలిటీ పాలకవర్గం ఎన్నిక సోమవారం లాంచనప్రాయంగా ముగిసింది. ఈ నెల 11 న పేటలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 16, బిఆర్ఎస్ పార్టీ 03, ఇతరులు ఒక స్థానంలో గెలుపొందగా.. మ్యాజిక్ ఫిగర్ ను దాటి స్థానాలు పొందిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక ప్రక్రియ ఏకపక్షంగా జరిగింది. మంత్రి దామోదర రాజనర్సింహా మున్సిపాలిటీ ఎన్నికలకు ముందే చైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు ఎస్ కృష్ణారెడ్డిని ప్రకటించారు. అయితే వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో కొంత గందరగోళం ఏర్పడ్డా చివరికి పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టంగా నిలపడం కోసం అహరహం తపించిన నాయకులు, 15వ వార్డు నుండి కౌన్సిలర్ గా గెలిచిన ఆకుల చిట్టిబాబును వైస్ చైర్మన్ గా ఎన్నుకోవడంతో అందోలు మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక ప్రక్రియ సుఖాంతంగా ముగిసింది.

**వైస్ చైర్మన్ గా చిట్టిబాబు ఆనందంలో సామాన్య కార్యకర్తలు**

ఆకుల చిట్టిబాబు ను అందోలు-జోగిపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఎన్నుకోవడం పట్ల పార్టీ సామాన్య కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలో లేనప్పుడు కార్యక్రమాలను విజయవంతం చేయడం కోసం సొంత నిధులను సైతం వెచ్చించి, అన్నీ తానై ఆందోలు- జోగిపేట ప్రాంతంలో పార్టీని పటిష్టం చేసేందుకు అహరహం తపించిన ఆకుల సత్యనారాయణ(చిట్టిబాబు) ను వైస్ చైర్మన్ గా ఎన్నిక కోసం మంత్రి దామోదర రాజనర్సింహ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలో అందోలు-జోగిపేట ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటిన నాయకుడు గా ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) మంచి గుర్తింపు ఉంది. వారు చేసే సేవా కార్యక్రమాలతో పట్టణ ప్రజల్లో, పరిసర గ్రామీణ ప్రాంతాల్లో చిట్టి బాబుకు మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. ప్రజల కష్టాలను చూసి చలించిపోయే గుణం, అన్నా అంటే తానున్నానంటూ భరోసా ఇచ్చే నైజం వెరసి చిట్టిబాబును అందరిలో ప్రత్యేకంగా నిలిపాయి. అలాంటి వ్యక్తికి ఈరోజు పార్టీ నాయకత్వం సముచిత ప్రాధాన్యం ఇవ్వడం పట్ల పట్టణ ప్రజలు, పార్టీ సామాన్య కార్యకర్తలు, చిట్టిబాబు అభిమానులు సంతోషం వ్యక్తం చేసారు.

**చైర్మన్, వైస్ చైర్మన్ బాధ్యతల బట్వాడా సంప్రదాయానికి తెర**

అందోలు ప్రాంత నేతల అసంతృప్తి ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ గతంలో అందోలు, జోగిపేట రెండు ప్రాంతాలుగా విడివడి ఉండేది. అయితే జోగిపేట ను నగర పంచాయతీగా మార్చే ప్రక్రియలో అందోలు- జోగిపేట ప్రాంతాలను కలిపారు. ఆ తర్వాత కాలంలో నగర పంచాయతీ కాస్త మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయింది. ఈ రెండు పర్యాయాలు కూడా అధికారంలో ఏ పార్టీ ఉన్నా జోగిపేట ప్రాంతానికి చైర్మన్ బాధ్యత లభిస్తే.. ఆందోలు ప్రాంతానికి వైస్ చైర్మన్ బాధ్యత కట్టబెట్టే సాంప్రదాయాన్ని పాటించారు. కానీ అందుకు భిన్నంగా ఈసారి చైర్మన్ వైస్ చైర్మన్ రెండు బాధ్యతల్లో ఏ ఒక్కటి ఆందోలు ప్రాంతానికి దక్కలేదు. అందోల్ ప్రాంతం నుండి కౌన్సిలర్ గా ఎన్నికైన వ్యక్తినే వైస్ చైర్మన్ గా ఎన్నుకోవాలని ఆ ప్రాంత నేతలు పట్టుబట్టగా కాసేపు గందరగోళం ఏర్పడింది. వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను నిరసిస్తూ అందోలు ప్రాంత నేతలు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు సీనియర్లు విషయాన్ని పెద్దది చేయవద్దు అని నచ్చ చెప్పడంతో వెనక్కి తగ్గారు. దీంతో రెండు పర్యాయాలుగా ఇరు ప్రాంతాల మధ్య చైర్మన్, వైస్ చైర్మన్ ల బాధ్యత ల బట్వాడా సంప్రదాయానికి తెరపడినట్లయింది.





## కష్టపడి పని చేసే వారికి కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తుంది

### మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ గా దొంతి నరేష్ గౌడ్..

**- అభినందించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**

మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి) కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం మున్సిపల్ లో నూతనంగా ఎన్నికైన చైర్మన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ లను ఆయన అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సాధించిన విషయాన్ని ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టి మెదక్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవే యడం అభినందనీయమ న్నారు. నూతనంగా ఏర్పడిన పాలకవర్గం పట్టణాభివృద్ధికి కృషి చేస్తూ సేవలందించా లని ఆయన నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కు ఆయన సూచించారు. ప్రజలు నమ్మకం ఉంచి గెలిపించిన కౌన్సిలర్లు పట్టణాభివృద్ధికి ఐక్యంగా ముందుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పట్టణాభివృద్ధికి గాను తన వంతుగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన అన్నారు. మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన కానుగు రాధిక, దొంతి నరేష్ గౌడ్ లను, కౌన్సిలర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంగ్రెస్ విజయోత్సవ యాత్ర,,,, ప్రజల వద్దకు లావణ్య నాగరాజు కార్యవర్గం,,,, డీజే సౌండ్ తోకాంగ్రెస్ పాటలతో ర్యాలీ,,,,, హోటల్ రకు కృతజ్ఞత తెలుపుకున్న గెలిచిన కౌన్సిలర్ లు,,,,, రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16,, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మరియు నూతన చైర్మన్ లావణ్య నాగరాజు వైస్ చైర్మన్ నవనీత గణేష్ డాకి శ్యామల స్వామి బైరం స్వప్న కుమార్ పుట్టి సందీప్ దేవుని రంజిత్ గ జవాడ నాగరాజు గగ్లోత్ రవి నాయక్ నూతన కౌన్సిలర్లు డిసిఎం వాహనంపై రామాయపేట వీధులలో పూలు చల్లుకుంటూ కాంగ్రెస్ పాటలు వినిపిస్తూ కాంగ్రెస్ జెండాలతో కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున కాన్వాయ్ తో ఊరేగింపు ర్యాలీ నిర్వహించారు. చైర్ పర్సన్ లావణ్య నాగరాజు వాహనంపై కాకుండా కాలినడకన ఓ టల్ రను అలింగణం చేసుకుంటూ అభినందనలు తెలిపారు. పట్టణ అధ్యక్షులు చింతల స్వామి ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఢిల్లీలో వైరం గల్లీలో స్నేహం

**ఢిల్లీలో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు వైరం.**

**మెదక్ బల్దియా లో దోస్త్. మెదక్ ప్రజలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ. అధికారంలో లేకున్నా 15 సీట్లు గెలిచాం**

**అధికార పార్టీ కన్నా ఒక్క సీట్ బిఆర్ఎస్ కె వచ్చింది.బిఆర్ఎస్ పార్టీ ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజలకు, ఓటర్లకు కృతజ్ఞతలు.మాజీ డిప్యూటీ స్పీకర్ ,బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి**



మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 16: ఢిల్లీలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు వైరమున్న మెదక్ బల్దియాలో కాంగ్రెస్ ,బిజెపి, బీఎస్పీ సహకరించుకోవడం. అనైతిక చర్య అని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు . నిత్యం కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తు పోసుకుంటూ... మెదక్ మున్సిపల్ పోరులో ఇరు పార్టీలు సహకరించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మరోసారి మెదక్ ప్రాంత ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని చెప్పారు. అభివృద్ధి పేరుతో ఎన్నికల రాగానే ఇష్టం వచ్చిన వాగ్దానాలు చేస్తూ ప్రజలను ప్రలోభ పెడుతుందని గుర్తు చేశారు. ఎన్నికల్లో మద్యం ,డబ్బు ఏరులై పారిన ప్రభుత్వ అధికారులు, పోలీస్ శాఖ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అభ్యర్థులను ప్రచారం చేయనీయకుండా చేశారని , కేవలం అధికారం కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఆరోపించారు. ప్రజలు గమనిస్తున్నారని , బిఆర్ఎస్ పై నమ్మకాన్ని ఉంచి కాంగ్రెస్ కన్నా అధిక స్థానాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే సమయంలో మెదక్లో అవినీతి జరగకుండా చూసే బాధ్యత కౌన్సిలర్ల పై ఉందని, వారికి బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కెసిఆర్ ఆదేశాల మేరకు మెదక్ లో బిఆర్ఎస్ పార్టీ గట్టిగా పని చేసిందని అందుకే ప్రజలు ఆదరించి కాంగ్రెస్ కన్నా పెద్ద మెజార్టీతో సభ్యులను గెలిపించాలని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెదక్ పట్టణాభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. మున్సిపల్ శాఖలో ఏ అవినీతి జరిగిన భయపడకుండా ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ తీర్పును శిరసా వహించి ప్రజల కోరిక మేరకు పని చేస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ.... కెసిఆర్ , హరీష్ రావు మెదక్ గురించి ముందే చెప్పారని, మెదక్ లో రౌడీయిజం నడుస్తుందని నివారించాలంటే బలంగా ప్రజలను ఏకం చేయాలని అన్నారని గుర్తు చేశారు. వార్డులో తిరుగుతుంటే ప్రజలే బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూస్తారని వారికి తగ్గట్టుగా అభివృద్ధి మరియు వారికున్న సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు.మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ... విపరీతమైన డబ్బులు , మద్యం పంచడంలో కాంగ్రెస్ పార్టీ ముందుందని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై అధికార పార్టీ పోలీస్ అధికారులతో ఒత్తిడి చేసి ఓట్లను దెబ్బతీయాలని ఆలోచన చేసిందని , అలాంటి పట్టించుకోకుండా ప్రజలు స్పష్టంగా బిఆర్ ఎస్ పార్టీకి మెజార్టీ ఇచ్చారని పేర్కొన్నారు. అట్రాసిటీ కేసుల పోలీస్ అధికారులు పెట్టడం సమంజసం కాదని అన్నారు. అధికార పార్టీకి పోలీసు అధికారులు ఇంతగా సహాయం చేయడం ఎక్కడ చూడలేదని విమర్శించారు. ప్రజలు విశ్వసించి కాంగ్రెస్ కన్నా ఎక్కువ మెజార్టీతో కౌన్సిలర్లను గెలిపించడం కాంగ్రెస్ కు బుద్ధి చెప్పినట్లేనని అన్నారు. ప్రజలు మనపై ఉంచిన విశ్వాసాన్ని మరింత పెంచుతూ మెదక్ మున్సిపల్ లో ప్రతిక్షణం అభివృద్ధి పై పోరాటం చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు విశ్వసించి పూర్తి మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పియడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కెసిఆర్ సూచన మేరకు హరీష్ రావు, పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మెదక్ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. మెదక్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఆగడాలను గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పక్షాన నిలబడతారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ కన్వినర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులుతోపాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లు రాజవ్వ,లలిత, స్వరూప, గంగామణి,జుబెర్ అహ్మద్, అనీస్ ఫాతిమా, సంధ్య, రాజశేఖర్, మహమ్మద్ గౌస్, శృతి,సోహెల్ మోహిద్దీన్, దీపక్, రాణి,ఉదయ్ కుమార్ పాల్గొన్నారు

# యువజనుల కొరకు అభివృద్ధి కార్యక్రమం

## మేరా భారత్ యువ భారత్ తో అనుసంధానము,

### యువ చైతన్యం కోసం అవగాహన,

రామాయంపేట ఫిబ్రవరి 16,,, యువజన అభివృద్ధి చైతన్యం యువజనుల కొరకు మైభారత్ మేరా భారత్ సంస్థ నుండి యువకులను అనుసంధానం చేసి క్రీడలు యువజన సర్వీసుల ద్వారా క్రీడా



సామాగ్రితోపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాన్ని పెంపొందించుకొని స్ఫూర్తి పొందడానికి పట్టణంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యువకులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ కోఆర్డినేటర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మై భారత్ యువ భారత్ సంస్థ అధికారులు రంజిత్ రెడ్డి కిరణ్ కుమార్ పాల్గొన్నారు



## కొహిర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

**మున్సిపల్ చైర్ పర్సన్ గా కాంగ్రెస్ పార్టీకి దక్కాలని ప్రయత్నించిన ఎండీ.బాబా ఫసియుద్దిన్ మాజీ కార్పొరేటర్ బొరబండ, మాజీ డిప్యూటి మేయర్ జిహెచ్ యంసి కీలక పాత్ర**

**ప్రమాణ స్వీకారం చేసిన చైర్ పర్సన్ మ్యాతరి ఆశోక్,**

జహీరాబాద్, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ పరిధిలోని కొహిర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంలో మరియు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీకి దక్కాలని ఎండీ.బాబా ఫసియుద్దిన్, మాజీ కార్పొరేటర్ బొరబండ, మాజీ డిప్యూటి మేయర్ జి హెచ్ యం సి కీలక పాత్ర వహించారు. కొహిర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకోవడంలో అచంచల మైన కృషి, కఠిన మైన శ్రమ పార్టీ విజయానికి మూలా ధారం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం చైర్ పర్సన్ మ్యాతరి ఆశోక్, వైస్ చైర్ పర్సన్ అద్నాన్ జావీద్, వార్డ్ కౌన్సిలర్లు ఎండీ.బాబా ఫసియుద్దిన్ గారిని అభినందించి, హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆయన నాయ కత్వం, అంకిత భావం కొహిర్ ప్రజల అభివృద్ధికి బాబా ఫసియుద్దిన్ గారు సహాయ సహకారాలు ఉండాలని అకాంక్షించారు.

## మహమ్మద్ నగర్ లో ఘనంగా బండ్ల ఊరేగింపు

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16 మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామపంచాయతీ శివారులో నీ గుబ్బడి ప్రాంగణాన వెలసిన దుర్గామాత ఆలయం వద్ద ప్రతి సంవత్సరం ఆనవాయితీ ప్రకారంగా శివరాత్రి పండగను పురస్కరించుకొని సోమవారం రోజున బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఊరేగింపులో భాగంగా భక్తులు ఎడ్లబండ్లు ట్రాక్టర్లు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మరియు పెద్దమ్మ గుడి ఆలయం వద్ద ఊరేగింపు జరిపి అనంతరం దుర్గామాత ఆలయం చుట్టూ బండ్ల ఊరేగింపు జరిపారు డప్పు వాయిద్యాలతో శివసత్తుల నాట్యాలతో బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు మహమ్మద్ నగర్ చుట్టూ గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని జాతర ఉత్సవాలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి యాదవ్ ఉప సర్పంచ్ పోచయ్య గ్రామ ప్రముఖులు వెంకట్రెడ్డి రఘు మల్లేశం బాల గౌడ్ గ్రామ పెద్దలు చిన్నలు మహిళలు చుట్టూ గ్రామాల సర్పంచులు భక్తులు పాల్గొన్నారు



# అధికార కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టిన పేట ప్రజలు.

**ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం.ప్రమాణ స్వీకారానికి హాజరుకాని 8 బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు.మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ. వైస్‌చైర్ పర్సన్ గా రేణుకా చిరు. సదాశివపేట మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్లు గా ప్రమాణ స్వీకారం పూర్తి.**



సదాశివపేట ఫిబ్రవరి 16 ప్రజాజ్యోతి:సదాశివపేట మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్. కౌన్సిలర్ ల ప్రమాణస్వీకారం పూర్తయింది. సంగారెడ్డి జిల్లా ఆర్డీవో, ఎన్నికల అధికారి గున్నాల రాజేందర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ బాలరాజు, మున్సిపల్ కమిషనర్ టి. శివాజీ సమక్షంలో నూతనంగా ఎన్నికైన 26 మంది కౌన్సిలర్ అభ్యర్థులలో 17 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, ఒకరు బీజేపీ అభ్యర్థి సోమవారంప్రమాణ స్వీకారం చేశారు. మిగతా 8 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారానికి దూరంగా ఉన్నారు. హాజరైన 20వ వార్డు కౌన్సిలర్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ ను చైర్పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు వైస్ చైర్పర్సన్ గా మూడో వార్డుకు చెందిన రేణుకాచిరును ప్రమాణ స్వీకారం చేయించి. అనంతరం హాజరైన కౌన్సిల్ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఇట్టి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చర్యల ఆంజనేయులు, సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి లు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను పూర్తి చేస్తామన్నారు. సదాశివపేట మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీ రావడంతో మున్సిపల్ చైర్ పర్సన్ గా మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా రేణుక చిరు లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని దాని ఈ గెలుపుకు కారణమైన పట్టణ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని నన్ను ఆదరించి గెలిపించిన వార్డుప్రజలకు మరియు కౌన్సిల్ సభ్యులకు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు జగ్గారెడ్డి. టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. సి డి సి చైర్మన్ రాంరెడ్డి. తదితర కాంగ్రెస్ పెద్దలకు పట్టణ పార్టీ శ్రేణులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల ప్రమాణ మున్సిపల్ కౌన్సిలర్లు..2 వార్డు కాంగ్రెస్ పార్టీ ఎరుకల నరసింహులు.5 వార్డు కాంగ్రెస్ కూతుజపాతిమ.7 వార్డు కాంగ్రెస్ పార్టీ అనితవిష్ణువర్ధన్ రెడ్డి9 వార్డు కాంగ్రెస్ అరుణ్ కుమార్ .11వార్డు వైద్యం గోపి ప్రియాంక పవన్.12 వార్డు పులిమామిడి మమత రాజు 14 వార్డు బీజేపీ ఉల్లిగడ్డల ఉమారాణి నాగన్న.15 వార్డు ఘౌసియ బేగం.16 వార్డు కొత్త గొల్లలావణ్య చంద్రశేఖర్.17 వార్డు ఎండి సజ్జి 18 వార్డు బిట్ల నికిత ప్రేమ్.

19 వార్డు. పట్లూరి రోజా నాగరాజుగౌడ్ 20 వార్డు కాంగ్రెస్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ.21 వార్డు ఎండి. వాజిద్
22 వార్డు గారెల గౌరీ దేవి తుల్జారాం.23 వార్డు లక్ష్మి ప్రియ భరత్25 వార్డు కొవ్వూరిశంకర్ గౌడ్. లు మరియు మున్సిపల్ అధికారులు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చైర్పర్సన్ గా బాధ్యతలు చేపడుతున్న మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ.2. వైస్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న రేణుక చిరు..3. చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ లకు ఎన్నిక ఎన్నికైన పత్రాన్ని అందజేస్తున్న అధికారులు ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు




# శివ స్మరణంతోనే ఆత్మశుద్ధి

## శ్రీశ్రీశ్రీ అర్ధనారీశ్వర ఆలయం లో గుల్టపు మచ్చేందర్ ప్రత్యేక పూజలు

నారాయణఖేడ్ పిబ్రవరి 16( ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జుక్కల్ గ్రామ సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ అర్ధనారీశ్వర దేవస్థానంలో మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించిన మహోత్సవ కార్యక్రమాల్లో జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుల్టపు మచ్చేందర్ గ



పాల్గొన్నారు. ఈ సందర్భంగాఅయన మాట్లాసుతు..శివ స్మరణం తోనే ఆత్మ శుద్ధి అవుతుందని, ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుచుకోవాలని, భక్తితోనే ముక్తి లభిస్తుందని తెలిపారు. అనంతరం ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి ,జుక్కల్ మాజీ ఉపసర్పంచ్ మారుతి , నాయకులు శ్రీకాంత్ , ఆలయ పీఠాధిపతి రాందాస్ మహారాజు ,యువ నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి పర్వదినాన భారీ సంఖ్యలో భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.



## ఘనంగా శ్రీ కేతకి భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

తూప్రాన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 16 మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీ కేతకి భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవం మరియు అగ్నిగుండం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి శ్రీ మల్లికార్జున స్వామి యాదవ సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ కి ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. అనంతరం యాదవ సంఘం తరఫున వారికి చిన్న సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల నినాదాలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో గ్రామం మొత్తం పండుగలా మారింది. ఈ వేడుకలో పెద్దలు యాదయ్య, ఎర్ర కిష్టయ్య, కర్రె కిష్టయ్య, తోటగొల్ల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, బండ నర్సింలు, కిష్టయ్య, అల్లాడు మల్లయ్య, అల్లాడి నర్సింలు, బండ డాకులు మరియు యాదవ సంఘం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతిపాదించగా తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ దేవుని రంజిత్ బలపరిచి చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు వైస్ చైర్మన్ గా పోచమ్మల నవనిత గణేష్ ను డాకి శ్యామల స్వామి 11వ వార్డు సభ్యులు ప్రతిపాదించగా గ జవాడ నాగరాజు ఏడవ సభ్యుడు బల పరచడంతో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు చైర్మన్ గా పోచమ్మల నవనీత గణేష్ వైస్ చైర్మన్గా ఎన్నికైనట్లు ప్రకటించారు.

## ఘనంగా మార్కండేశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు



జహీరాబాద్, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ పట్టణ పరిధిలోని మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భక్త మార్కండేశ్వర మందిరంలో సోమవారం ఉదయం ఆలయ అర్చకులు వేణు భట్ ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్ దంపతుల ద్వారా ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించినారు. ఈ సందర్భంగా రాత్రి 12 గంటల నుండి లింగోద్భవ సమయంలో వేద బ్రాహ్మణోత్త ములచే మహాన్యాస పూర్వక లఘు రుద్రాభిషేకం కార్యక్రమాలను గడ్డం సరిత, గోపాల్ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షు లు పండాల్ ప్రభు, దండి విట్టల్ ప్రాణాళిక సంఘం సభ్యులు సోమచంద్రశేఖర్, సభ్యులు గద్దె వెంకటేశం, అప్పం శ్రీకాంత్, అప్పం రమేష్, యెన్నం ప్రకాష్, యెన్నం రఘు, మేనేజర్ నీలిరాజేశ్ తదితరులు పాల్గొన్నారు





# జనారణ్యంగా ఏడుపాయల జయహో జన జాతర

## ఏడుపాయలకు పోటెత్తి న భక్తులు.. కనుల పండువగా బండ్ల ఊరేగింపు





మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి : జాతరంటే జాతరే, ఇది జనం మెచ్చి త కదం తొక్కిన భక్త నిండుకున్నాయి. దుర్గమ్మ నామ జనంతో స్మరణతో ఏడుపాయల మారుమ్రోగింది. యువకుల కేరింతలు, డప్పు చప్పుల్ల మోత, శివ సత్తుల నృత్యాలు, వరుస కట్టిన ఎడ్ల బండ్లు అవే జాతరకు వన్నె తెచ్చాయి. నేత్ర సాగిన వేడుకల్లో ప్రతి ఘట్టం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మవారి జాతర రెండవ రోజు జనాలు వెళ్ళువలా తరలి వచ్చారు. సమ్మోహన భరితంగా సాగిన ఉత్సవం, సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచింది. ఆదివారం జాతర తిలకించేందుకు తండోప తండాలుగా తరలివచ్చారు. ఉదయం నుండే భక్తుల రాక క్రమంగా పెరుగగా సాయంత్రం అయ్యేసరికి కిటకిట లాడిన వన దుర్గ మాత ఆలయప్రాంగణం . రాజగోపురం ప్రాంతమంతా జనసంద్రాన్ని తలపించాయి. ఆనవాయితీ ప్రకారం పాపన్నపేట సంస్థానాధీశుల బండికి మెదక్ ఆర్డీవో ,దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ చంద్ర శేఖర్ , ఈఓ రమేష్ శ్రీనివాస్, కొబ్బరికాయాలు కొట్టి ఊరేగింపును. ప్రారంభించారు. నాగ్సాన్పల్లి శివారులో నుండి మొదలైన ఊరేగింపు ప్రధాన వీధుల మీదుగా రాజగోపురం ముందునుండి సాగింది. సంప్రదాయ బద్దంగా రంగు రంగుల చీరలు, మామిడి తోరణాలు, వేప కొమ్మలు, పసుపు, కుంకుమలతో ఎద్దుల బండ్లు, మెరుపు కాగితాలు, దేవుళ్ళ చిత్ర పటాలతో గుమ్మటాల బండ్లను శోభాయమానంగా తీర్చి దిద్దారు. భక్తులు జయహో దుర్గమ్మ అంటు జయజయ ధ్వానాలు చేస్తుండగా బండ్లు వరుసగా ముందుకు సాగాయి. దారికి ఇరువైపులా నిలబడిన భక్తులు ఊరేగింపును తిలకించారు. జాతరలో ఆర్డీవో రమాదేవి ,చంద్ర శేఖర్ దేవాదాయ శాఖ ఈవో రమేష్ , సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి,మధుసూదన్, రవి, గణేష్, అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ తదితరులున్నారు.

# ఖేడ్ మున్సిపల్ చెర్మన్‌గా నగేష్ కుమార్ షెట్కార్,వైస్ చెర్మన్ పదవికి దారం శంకర్ లు ఏకగ్రీవంగ ఎన్నిక

నారాయణఖేడ్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. నారాయణఖేడ్ మున్సిపల్ చెర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని కంచుకోటను పైలంగా నిలుపుకుంది .ఖేడ్ పట్టణ రాజకీయాల్లో ఆసక్తి రేకెత్తించిన చెర్మన్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం స్పష్టమైంది.
మున్సిపల్ చెర్మన్‌గా నగేష్ కుమార్ షెట్కార్,వైస్ చెర్మన్ పదవికి దారం శంకర్ లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. రెండు పదవులకు ఒక్కో నామినేషన్ మాత్రమే రావడంతో ఎన్నిక ప్రక్రియ సాఫీగా ముగిసింది. అనంతరం సబ్ కలెక్టర్ ఉమా హారతి అధికారికంగా ఫలితాలను ప్రకటించారు. ఏకగ్రీవ ఎన్నికతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉల్లాసం, ఆనందం వెల్లివిరిసింది. ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి సగృహం ముందు భారీ క్రెన్ తో గజమాలతో నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే, చెర్మెన్ నగేష్ షెట్కార్,వైస్ చేర్మెన్ దారం శంకర్ ల కు భారీ గజమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి చైర్మన్ వైస్ చైర్మన్ లకు శాలువా,



పూలమాలతో సన్మానించారు. నాయకులు, కార్యకర్తలు శు భాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం మెయిన్ రోడ్ నుండి రాజీవ్ చౌక్, బసవేశ్వర చౌక్, శివాజీ చౌరస్తాల మీదుగా భారీ ర్యాలీగా,ఊరేగింపుగా బయలుదేరి డీజే సప్పుల్లతో డిజే చప్పుళ్లతో,సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ జిందాబాద్ కొడుతూ సంబరాలు నిర్వహించారు.



## వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ సాయిలు

హవేలీ ఘనపూర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16: మండల పరిధిలోని బూరుగుపల్లిగ్రామంల ఎహాశివరాత్రి పండుగ సందర్భంగా గ్రామ యువకులు ఆదివారం వాలీ బాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో జూనియర్ 4 టీములు, సీనియర్ 6 టీములు పాల్గొన్నారు .ఇందులో సీనియర్ విభాగంలో మొదటి బహుమతి ఖ. నవీన్ టీమ్ కి రెండోవ బహుమతి చంద్రబాబు టీమ్ కి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల వైపు ఆసక్తి చూపాలని సూచించారు.క్రీడల్లో మంచిగా రన్నించి గ్రామాన్ని జిల్లాలోనే ముందుకు వెళ్లాలని సూచించారు.క్రీడల్లో రాణించే అభ్యర్థులకు అన్ని విధాలుగా సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల శ్రీనివాస్, బొగ్గుల నర్సింహులు, సీనియర్ వాలీబాల్ ఆటగాళ్లు లక్ష్మణ్, నవీన్, విశాల్, చంద్రబాబు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా చైర్మన్.వైస్ చైర్మన్ ఎన్నిక

**-నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలో జెండా ఎగరేసిన టిఆర్ఎస్ పార్టీ.**

**-జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా బిజెపి కౌన్సిలర్ వంగేటి ప్రతాపరెడ్డి.**

**-మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి.**





పటాన్ చెరు/ప్రజాజ్యోతి పటాన్ చెరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ జండా ఎగరవేసింది గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ గా చిన్న పాపని కుమార్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ గా చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి.జిన్నారం మున్సిపాలిటీ చైర్మన్ గా నక్కిర్తి జనార్ధన్ ముదిరాజ్.వైస్ చైర్మన్ గా వంగేటి ప్రతాపరెడ్డి. గడ్డపోతారం మున్సిపల్ చైర్ పర్సన్ గద్దె శుష్మ గణేష్.వైస్ చైర్మన్ గా లక్ష్మగొని మహేందర్ గౌడ్ ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా మోతే సుమలత, వైస్ చైర్ పర్సన్ గా పట్లోళ్ల మాధవి నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇంద్రేశం మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య గొడవ జరగడంతో ఎన్నికల అధికారులు ఎన్నికను నేటికి వాయిదా వేశారు.మిగతా నాలుగు మున్సిపాలిటీలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఏటువంటి ఆవంచనీయా సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్ లు.వైస్ చైర్మన్ లు స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి.మాజీ మంత్రి హరీష్ రావుకు.ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# రామాయంపేట మున్సిపల్ చైర్మన్గా గజవాడ లావణ్య నాగరాజ్



## కార్యవర్గ కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకారం

రామాయంపేట ప్రజా జ్యోతి ఫిఎిబ్రవరి 16 గత పది సంవత్స రాలుగా బి ఆర్ఎస్ అధికారంలో రామయంపేట మున్సిపాలిటీ మరియు గ్రామపంచాయతీలు స్థానిక సంస్థలన్నీ కూడా అ అప్ర హాతంగా కొనసాగాయి .మెదక్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అ అస్తగతం తర్వాత ప్రజల్లో మార్పు కాంగ్రెస్ పార్టీ అధికారం వలన పోటాపోటికి తాగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీతో విజయకేతనం ఎగరవేసింది. 12 స్థానాల్లో మూడు బి ఆర్ ఎస్ ఒకటి బీజేపీ ఎన్వి స్థానాలను కాంగ్రెస్ పార్టీ అష్టగతం చేసుకోవడంతో ఎటువంటి బయట మద్దతు గానీ ఇతర మద్దతు లేకుండా స్వయంగా చైర్మన్ పదవిని కేజిక్కించుకున్నది .13 నా జరిగిన లెక్కింపులో విజయం సాధించిన అధికార కౌన్సిలర్లు మూడు రోజులపాటుఉండి క్యాంపులో 16న ప్రమాణ స్వీకారానికి మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక మరియు కౌన్సిలర్ ల ప్రమాణస్వీకారం తూప్రాన్ ఆర్డిఓ అధికారి జై చంద్ర రెడ్డినిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన సభ్యులకు చైర్పర్సన్ నాయకులకు కూడా దిశా నిర్దేశం చేస్తూ సాంప్రదాయ బద్ధంగా జరగవలసిన ప్రమాణ స్వీకారం ఎన్నికలను పూర్తి చేశారు. మొదట కౌన్సిలర్లను పేరుపేరునా ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రకటించిన చైర్మన్ సభ్యులను మరియు వైస్ చైర్మన్ సభ్యులను వారి పేర్లను ప్రవేశపెట్టి ఎవరైనా వ్యతిరేకిస్తే వారు కూడా నామినేషన్ ఏవచ్చని సమయం ఇచ్చి ఎవరు రాకపోవడంతో ఏకగ్రీవంగా చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు లను నాలుగో వార్డ్ కౌన్సిలర్ బైరం స్వప్న ప్రతిపాదించగా తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ దేవుని రంజిత్ బలపరిచి చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు వైస్ చైర్మన్ గా పోచమ్మల నవనిత గణేష్ ను డాకి శ్యామల స్వామి 11వ వార్డు సభ్యులు ప్రతిపాదించగా గ జవాడ నాగరాజు ఏడవ సభ్యుడు బల పరచడంతో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు చైర్మన్ గా పోచమ్మల నవనీత గణేష్ వైస్ చైర్మన్గా ఎన్నికైనట్లు ప్రకటించారు.

# నర్సాపూర్ బల్దియాపై 'హస్తం'.. 'కమలం'

## మున్సిపల్ ఛైర్మన్‌గా మాచినూరి లక్ష్మీ రాజు యాదవ్

## వైస్ ఛైర్మన్‌గా వనమున బుచ్చేష్ యాదవ్ ఎన్నిక

## ఘనంగా మున్సిపల్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



నర్సాపూర్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) నర్సాపూర్ మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. పట్టణ కేంద్రంలో జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల అనంతరం జరిగిన పురపోరులో కాంగ్రెస్, భాజపా అభ్యర్థులు బల్దియా పీఠాన్ని దక్కించుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి మాచినూరి లక్ష్మీ రాజు యాదవ్, వైస్ ఛైర్మన్‌గా భాజపా అభ్యర్థి వనమున బుచ్చేష్ యాదవ్ ఎన్నికయ్యారు.

**హోరాహోరీ పోరు.. అనూహ్య ఫలితం**

మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ ఉత్కంఠగా సాగింది. మెజారిటీ సభ్యుల మద్దతుతో కాంగ్రెస్‌కు చెందిన లక్ష్మీ రాజు యాదవ్ ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. అదేవిధంగా వైస్ ఛైర్మన్ పదవిని భాజపా అభ్యర్థి బుచ్చేష్ యాదవ్ కైవసం చేసుకున్నారు. భిన్న ధృవాలైన కాంగ్రెస్, భాజపా నేతలు మున్సిపల్ పాలకవర్గంలో కీలక పదవులను పంచుకోవడం పట్టణంలో చర్చనీయాంశమైంది.

**ప్రమాణ స్వీకారం.. అభివృద్ధికి శపథం**

ఎన్నిక ప్రక్రియ ముగిసిన వెంటనే నూతన ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేశారు. అధికారుల సమక్షంలో నిబంధనల ప్రకారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. నర్సాపూర్ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. తమ నాయకులు బల్దియా పీఠాన్ని అధిరోహించడంతో కాంగ్రెస్ మరియు భాజపా కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మున్సిపల్ కార్యాలయం వెలుపల బాణసంచా కాల్చి, నినాదాలతో హోరెత్తించారు. పట్టణమంతా విజయోత్సవ ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు.



## రక్త దానంలో హాఫ్ సెంచరీకి చేరువలో

అందోలు, ఫిబ్రవరి16, (ప్రజాజ్యోతి): పక్కింటి వారికి ఏదైనా జరిగితే పట్టించుకోని ఉరుకుల పరుగుల జీవనం గడిపే పట్టణంలో తన జీవనం సాగిస్తున్న ఓ గ్రామీణ యువకుడు పలుమార్లు రక్తదానం చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. సామాజిక చైతన్యంలో అతనో మైలురాయిలా నిలుస్తున్నాడు. ఎవరికైనా ప్రమాదం జరిగి ఆపదలో ఉన్నారంటే వారి కోసం రక్తదానం చేయడం పరిపాటిగా పెట్టుకున్నాడు. సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన అహ్మద్ వృత్తిరీత్యా హైదరాబాదులో ఆటో తోలుతూ జీవనం సాగిస్తున్నాడు. తనకు తోచిన రీతిలో సమాజానికి ఉపయోగపడాలనే సంకల్పంతో పలు మార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసాడు. అందులో భాగంగానే సోమవారం గ్రామంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన విషయం తెలిసిన వెంటనే ఆ యువకుడు హైదరాబాదు నుంచి గ్రామానికి వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్నాడు. తన నిస్వార్థ సేవ ను పలువురు ప్రశంసిస్తుండడం పట్ల ఎండి.అహ్మద్ స్పందిస్తూ.. తన రక్తం ఓ నెగటివ్ గ్రూపుకు చెందినదని, తాను ఎవరికైనా రక్తాన్ని దానం చేయవచ్చనే విషయం తనకు తెలిసినప్పటి నుండి పలు సందర్భాల్లో తాను రక్తదానం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 42 సార్లు రక్తదానం చేశానని తెలిపారు. ఎవరికైనా ఆపదలో రక్తం అవసరం ఏర్పడితే స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, తాను సమాజం పట్ల బాధ్యతతో రక్త దానం ఓ సేవా కార్యక్రమంలా చేస్తున్నానని 97018 17068 నంబర్ గల ఫోన్ లో తనని సంప్రదిస్తే ఎక్కడికైనా వచ్చి రక్తదానం చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో ఆపదలో అవసరం ఉన్నవారికి రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 38 సంవత్సరాల యువకుడు అహ్మద్ 42 సార్లు రక్తదానం చేయడం పట్ల గ్రామస్తులు అతని నిస్వార్థ సేవను కొనియాడుతూ అభినందించారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవిశేఖర్ రెడ్డి, డిస్టిక్ పిఆర్ఓ డాక్టర్ కే అనంతరెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఎం. జగన్ మోహన్ రెడ్డి, సభ్యులు మానిక్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శేరి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశం, ధీరజ్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు మాధవరెడ్డి, శివచందర్, సంగమేశ్వర్ లతో పాటు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ





## మెదక్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం డి జె సౌండ్ తొ యువకుల నృత్యాలు టపాసులు పేల్చి సంబరాలు

మెదక్ టౌన్( ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 16: మెదక్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకున్న కాంగ్రెస్ భారీ ర్యాలీ టపాసుల మోత, డి జె సౌండ్ ల మధ్య యువకుల నృత్యాలు సంబరాలు పట్టణంలో అంబరన్నాంటాయి.

సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగాయి. ఎక్స్ అఫీషియో ఓటు కీలకంగా మారడంతో చైర్మన్ పీఠం కాంగ్రెస్ దక్కించుకుంది. మొత్తం 32 మంది సభ్యులు ముందుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన చైర్మన్ ఎన్నికల్లో 24వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కానుగు రాధిక పేరును 20వ వార్డు కౌన్సిలర్ మన్సూర్ ప్రతిపాదించగా, 19వ వార్డు కౌన్సిలర్ గంట సంపత్ బలపరిచారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన 14 మంది కౌన్సిలర్ల మద్దతుతో పాటు బహుజన సమాజ్ పార్టీకి చెందిన ఒక కౌన్సిలర్ మద్దతు లభించింది. అదనంగా, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఎక్స్ అఫీషియో ఓటు కలవడంతో చైర్మన్ పదవి కాంగ్రెస్ అభ్యర్థికి దక్కింది. అనంతరం భారీ విజయోత్సవ ర్యాలీగా మున్సిపల్ ఆఫీస్ నుండి ప్రధాన విధుల గుండా వెళ్లారు. నూతన చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు మందుల గంగాధర్, బొజ్జ పవన్, రాగి అశోక్,కౌన్సిలర్లు కొడకంటి హరిత, శామ్ సునీషా, చింతల లక్ష్మీ స్వరాగిణి నస్రీన్ బేగం బి యస్ పి కౌన్సిలర్ బుజరంపేట అరుణ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాముడి మాటకు కట్టుబడిన హనుమంతుడు అరుణార్తి

హన్మంతన్న మాట దాటాని వెంకటరమణ

మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 16: మునిసిపాలిటీ ఎన్నికలు ప్రకటించిన నాటినుండే మాజి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే రోహిత్‌రావు నాయకత్వములో మెదక్ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ హస్తగతం కావలనే కసితో పనిచేసాడు యువ నాయకుడు అరుణార్తి వెంకటరమణ . మెదక్ పట్టనంలో 32 వార్డులను అయ వార్డులలో గెలుపోంధే అభ్యర్థులను సెలెక్టు చేసుకోవడానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఎమ్మెల్యే రోహిత్‌రావుల కు సహకారం అందిస్తు అభ్యర్థులను ఎంచుకున్నారు. రిజర్వేషన్ లు కలిసోస్తే అరుణర్తి వెంకటరమణ మున్సిపల్ చైర్మన్ అవటానికీ అవకాశాలు ఎక్కువ ఉన్నాయని మెదక్ ప్రజలు అనుకున్నారు. రిజర్వేషన్ బిసి మహిళ రావడముతో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే రోహిత్‌రావుల అదేశం మెరకు 30వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్తి



గా పోటి చేసి బిఆర్ఎస్కు కంచుకోటగా ఉన్న 30వ వార్డ్ లో బిఆర్ఎస్ అభ్యర్తి పై విజయం సాదించాడు. ఎన్నికలలో 32 వార్డులలో 1వార్డ్ ఏకగ్రీవం అయింధి. 31 వార్డులకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి చెంధిన అభ్యర్థులు 13 వార్డులు గెలవగ 1 ఏకగ్రీవం కలిపి 14 కాంగ్రెస్ సభ్యులు ఉండగ కాంగ్రెస్ అభ్యర్ధి గోదల వైష్ణవిపై 3 వోట్లతో గెలిచిన బిఎస్పి అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ కి మద్దతు చేసే దిశ గా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఎమ్మెల్యే రోహిత్‌రావుల నాయకత్వములో అరుణర్తి వెంకటరమణ క్రుషి చేశాడు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సభ్యులను క్యాంపులో అందరిని సమన్వయ పరుస్తు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఎమ్మెల్యే రోహిత్‌రావుల నాయకత్వములో పనిచేసాడు. అంతెకాకుండ చివరి క్షణంలో సమికరణలు మారే పరిస్థితులను ముంధేపసి కట్టి తనకు వచ్చిన అవకాశం కూడా వదులుకొని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఎమ్మెల్యే రోహిత్‌రావుల కొరకు వారి మాటకి కట్టుబడి వచ్చిన అవకాశాన్ని వదులుకొన్నాడు. ఒక్క మాట హన్మంతన్న నోటినుండి వేలువడగానే అధే వేదవాక్కు గా భావించి తనను నమ్ముకొని ఉన్నవారందరికి నిరాష మిగిల్చి రామునికి హనుమంతునిలా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఎమ్మెల్యే రోహిత్‌రావుల గుండెల్లో నిలిచిన అభినవ హనుమంతుడు అరుణర్తి వెంకటరమణ.

## కోహిర్ మునిసిపల్ ఛైర్మెన్, వైస్ ఛైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపినా మాజీ మంత్రివర్యులు డా॥ఏ.చంద్రశేఖర్

జహీరాబాద్, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ )సోమవారం నియోజకవర్గ పట్టణం లోని మాజీ మంత్రివర్యులు డా॥ఏ.చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కోహిర్ మునిసిపల్ ఛైర్మెన్ ఎం.అశోక్, వైస్ చైర్మన్ అబ్దుల్ జావీద్ వారిని కలవడం జరిగింది.. ఈ సందర్భంగా వారు ఛైర్మెన ఆ వైస్ ఛైర్మెన్ మరియు గెలిచిన కాంగ్రెస్ కౌన్సలర్లకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియోద్దీన్, పట్టణ అధ్యక్షులు శంషీర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి, మరియు కోహిర్ మునిసిపల్ కౌన్సలర్స్ జగదీశ్, శ్రీకాంత్, ఆమెదే, శిరీష రాణి, రాజేశ్వరి, ఎం.ఏ.వహీద్, తదితరులు పాల్గొన్నారు.

